నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
శనివారం,24 ఫిబ్రవరి 2018 8పేజీలు

# మూర్తికి జెఎన్‌టియుకె పీహెచ్‌డీ లభ్యం



కాకినాడ, మేజర్‌న్యూస్ : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.ఎస్.ఎన్.మూర్తి సిద్ధాంత వ్యాసం "స్టడీ ఆఫ్ ద డైనమికల్ బిహేవియర్ ఆఫ్ సర్టెయిన్ నాన్ లీనియర్ బయో మ్యాథమెటికల్ మోడల్స్" జెఎన్‌టీయుకె అధికారుల ఆమోద ముద్ర పొందింది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు గణిత విభాగంలో లభించింది. బి.ఎస్.ఎన్.మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని హైదరాబాద్ జెఎన్‌టియుహెచ్‌లోని జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గణిత విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డా.ఎం.ఎ.ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.మూర్తి తూర్పుగోదావరి జిల్లా సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ హ్యుమానిటీస్ & బేసిక్ సైన్సెస్ (హెచ్‌బిఎస్) విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# లక్ష్మికి జెఎన్‌టియుకె పీహెచ్‌డీ లభ్యం



కాకినాడ, మేజర్‌న్యూస్ : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.లక్ష్మీ శిరీష సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ & పెర్ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆల్గో రిథమ్ ఫర్ ఇమేజ్ స్టెగనో గ్రఫీ" జెఎన్‌టియుకె అధికారుల ఆమోద ముద్ర పొందింది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించింది. బి.లక్ష్మీ శిరీష తన సిద్ధాంత వ్యాసాన్ని అనంత పురంలోని జెఎన్‌టి యూని వర్శిటీ అనంత పురం ఉపకులపతి ప్రొ.ఎస్.శ్రీనివాసకుమార్, గుంటూరు జిల్లా బాపట్లలోని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.చంద్రమోహన్ పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.లక్ష్మీ శిరీష విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.